# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 07 మే 2025 DIGITAL EDITION

## తెలంగాణలో సరస్వతీ పుష్కరాలు

ప్రజా గొంతుక డెస్క్ సరస్వతీ పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15వ తదీ నుంచి 26వ తేదీ వరకు తెలం గాణలోని కాళేశ్వరం ఈ పుష్కరాల నిర్వహణకు తుది ఏర్పాట్లు జరుగుతున్నాయి.సారి పుష్కరా లకు ప్రత్యేకత ఉంది. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఈ సారి ప్రభుత్వం కొత్త సదుపాయాలు అందుబాటులోకి తెచ్చింది. టెంట్ సిటీతో పాటుగా జాయ్ రైడ్ ను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రవాణా సదుపాయాలను రద్దీకి అనుగుణంగా నిర్ణయించారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తాజాగా మంత్రులు శ్రీధర్ బాబు.. సురేఖ పుష్కరాల పై సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జరగబోయే సరస్వతి పుష్కరాల్లో హెలికాప్టర్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. పుష్కరాలకు వచ్చిన భక్తులు కాళేశ్వరం ఆలయం, పుష్కర ఘాట్‌లు, చుట్టూ ఉన్న పచ్చటి అందాలను గగనతలం నుంచి వీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం 'జాయ్‌రైడ్'ను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం ఒకేసారి 6 గురు ప్రయాణించేందుకు వీలుగా ఎయిర్‌బస్ హెచ్-125 మోడల్ హెలికాప్టర్‌ను వినియోగించనుంది.



## గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష



ప్రజా గొంతుక డెస్క్ ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. సుదీర్ఘంగా సాగిన విచారణ తర్వాత తీర్పు వచ్చింది.గాలి జనార్ధన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్లతో పాటు ఓఎంసీ కంపెనీని దోషులుగా తేల్చారు. ఇందులో ఏ వన్ గా శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. మిగిలిన నిందితులకూ అదే జైలుశిక్ష విధించారు. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా విధించారు.కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో ఐరన్ ఓర్ ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్నా ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులు కూడా చెరిపేశారని సీబీఐ కేసులు నమోదు చేసింది. 2009లో సీబీఐ ఈ వ్యవహారంలో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ గాలి జనార్ధన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకు వచ్చారు. దాదాపుగా రెండేళ్లకుపైగా జైల్లో ఉన్న తర్వాత ఆయనకు బెయిల్ వచ్చింది.

## ఆర్టీసీ సమ్మె వాయిదా



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా పడింది.

## "కాంగ్రెస్ ఖేల్ ఖతం. దుకాణ్ బంద్"

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్" అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.





## కోసుకొని తినడానికి నువేమన్నా మామిడి పండా..

ప్రజా గొంతుక డెస్క్ కోసుకొని తినడానికి నువేమన్నా మామిడి పండా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. నిన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ పై స్పందించారు. ఎకానమీ క్లాస్‌లో ప్రయాణం చేస్తున్నా అంటున్నావు, దమ్ముంటే 43 సార్లు నీ ఢిల్లీ ప్రయాణాల ఖర్చు మీద శ్వేతపత్రం విడుదల చెయ్ రేవంత్ రెడ్డి అని డిమాండ్ చేశారు

## అంగన్ వాడీలకు జీతాలు పెంచిన ప్రభుత్వం



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి ఇచ్చి హామీని నెరవేరుస్తూ.. జీతాలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఇందులో భాగంగా మినీ అంగన్ వాడీ టీచర్లను అంగన్వాడీ టీచర్ గా ప్రమోట్ చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,989 మంది మినీ అంగన్వాడీ టీచర్లు ఇకపై అంగన్వాడి టీచర్లుగా భాధ్యతలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో ఇకపై మినీ, మెయిన్ అంగన్వాడి అనే తేడా ఉండదు.గతంలో మినీ అంగన్వాడీలకు రూ. 7800 జీతం మాత్రమే ఇస్తుండగా.. తాజా నిర్ణయంతో వారికి రూ. 13,650 జీతం అందనుంది. పెంచిన ఈ జీతం ఏప్రిల్ నెల నుంచి అంగవాడీలకు అందించనున్నారు. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ఇన్ని రోజులు వేచి చూసిన 3,989 అంగన్వాడీ టీచర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమకు ప్రమోషన్ ఇవ్వడంతో పాటు జీతం పెంచినందుకు మంత్రి సీతక్క కు, ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్..



ప్రజా గొంతుక డెస్క్ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలా స్పందించాలి, ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి అనే అంశాలపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు కేంద్ర హోంశాఖ సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు మే 7న (బుధవారం) దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారూ.డ్రిల్‌ను 244 జిల్లాల్లో నిర్వహించనున్నారు. దేశంలోని కీలక ప్రాంతాలను మూడు వర్గాలుగా విభజించారు హైదరాబాద్, విశాఖపట్నం వంటి 201 జిల్లాలు, ఎయిర్‌పోర్టులు, కీలక మౌలిక సదుపాయాలున్న ప్రాంతాలు



# ఘనంగాముగిసిన శ్రీశేషాదాసుల ఆరాధన ఉత్సవాలు

ప్రజా గొంతుక (మల్దకల్)

ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు శ్రీ శేషదాసుల 140వ ఆరాధన ఉత్సవాలు ఆదిశీలా క్షేత్రం మల్దకల్ లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. శ్రీ శేషదాసుల వంశస్తులైన శేషగిరిరావు, దీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్, విష్ణు, శశాంక ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మంగళవారం శ్రీ సత్యనారాయణ పూజ, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సంగీత కాకండికి ఆదోని, వసంతా చారి అధ్యాపకులు, జయరామాచార్య ఆధ్వర్యంలో పురాణ ప్రవచనాలు వినిపించారు. శేషదాసుల వారి మహిమ గురించి భక్తులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా దీరేంద్రదాస్ మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతంగా ముగియడానికి భక్తుల సహకారం, దేవాలయ నిర్వహకుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, పట్వారీ అరవిందరావు, చంద్రశేఖర రావు, బాబురావు, మధుసూదనా చారి, రమేష్, రవి, ప్రాణేష్, వెంకోబారావు, మనోహర్ రావు, ప్రకాష్ రావు, గోపాల్ రావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన: ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

జోగులాంబ గద్వాల ప్రతినిధి/ప్రజా గొంతుక న్యూస్




ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గద్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తెలియజేశారు. మంగళవారం గద్వాల్ రూరల్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటోపై ట్రాఫిక్ సంబంధించి జాగ్రత్తలు తెలియజేసే స్టిక్కర్లను అతికించి,మైక్ ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ... ప్రజలకు రక్షణ కల్పించేందుకు ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యం చేరాలన్నదే పోలీసుల లక్ష్యమని ఆయన తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ డ్రైవింగ్ అనర్థదాయకం, వేగం కన్నా ప్రాణం మిన్న, హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరండి అని ట్రాఫిక్ రూల్స్ వివరించడం జరిగింది. అలాగే ఆపద సమయంలో ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు.లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలుపవద్దని, రోడ్డు పక్కనే ప్రయాణికులను దింపాలని సూచించారు.రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను దగ్గరలోని ఆసుపత్రులకు తరలించాలని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని జాగ్రత్తగా వాహనాలు నడపలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు..లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ..తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా సహా కార్యదర్శి ఏర్పులయాదయ్య.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే%ఆ% దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. సోమవారము మర్రిగూడ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఆయన అన్నారు అతను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు ఇబ్బందిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘా రిజిస్ట్రేషన్ ను ప్రతితను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ దేశ సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏ ఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగా చారి తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నక్క నరసింహ ఒంపు ముత్తమ్మ సిలివేరు మహేష్ గ్యారదుర్గమ్మ ఆవుల ముత్తయ్య ఐతపాక పద్మ జంగమ్మ ఇంద్రమ్మ నరసమ్మ మాడుగుల శీను ఎడ్ల నరసింహ ఎడ్ల ఈశ్వరమ్మ ఒట్టిపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు,



# రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైల్వేను ప్రైవేటీకరణ ఆపాలని వరంగల్ రైల్వే స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి ఎం.సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రైల్వే ను ప్రైవేటీకరణ ఆపాలని ట్రైన్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని రైల్వే జనరల్ కోచ్ లను పెంచాలని ట్రైన్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు భద్రత కరువైందని ప్రయాణికులకు అండగా భద్రతను పెంచాలని వారన్నారు.అందుబాటులో ప్రయాణికులకు ట్రైన్ టికెట్లు ఉండాలని అలాగే జనరల్ కంపార్ట్మెంట్లు పెంచి ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.మహబూబ్ పాషా,యం.రవీందర్,అశోక్,శ్రీశైలం నరసయ్య,వెంకటేశ్వర్లు,రమేష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేన ఇందిరమ్మ ఇళ్లు.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకేన ఇందిరమ్మ ఇళ్లు అని బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ఇందిరమ్మ పథకం ఒకటి బీద ప్రజల కోసం అసలు ఇళ్లు లేని వారికి చెప్పి అసలైన బీదలకు న్యాయం జరగటం లేదు ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా ఏసుకొని వారు ఎవరి పేరు వ్రాస్తే వారి పేర్లను ఎమ్మెల్యే అనుమతించడం విచిత్రంగా ఉంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో విషయంలో అధికారం బిఆర్ఎస్ పార్టీ ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెసు కావటం చేత బిఆర్ యస్ పార్టీ కార్యకర్తలు ఎటువంటి పథకాలు అందకుండా నష్ట పోయారు. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యే గెలిపించికోవాలని రాత్రి పగలు కష్ట పడి గెలిపిస్తే వారికి మొండి చెయ్యి చూపించి ఎలక్షన్ లో డాక్టర్ వెంకట్రావు ని ఓడించాలని నిరంతరం కష్ట పడ్డ కాంగ్రెసు పార్టీ వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు కేటాయింపులు జరిగాయి.మీ గెలుపుకు కృషి చేసి అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలను.సామాన్య ప్రజలను కాదని మీ ఓటమికి తీవ్రంగా కృషిచేసిన నాయకులకు వారు చెప్పిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులు చేశారు. మిమ్మల్ని గెలిపించి మీ ద్వారా పార్టీ లకు అతీతంగా అర్హులకు న్యాయంగా ప్రభుత్వ పథకాలు అందుతాయి అని ఆశించి మిమ్మలిని ఎంఎల్ఏ గా గెలిపించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మండల ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేశారు.ప్రజలకు ఇచ్చే ప్రభుత్వ పథకాలు అధికారుల ద్వారా ఎవరికి ఇళ్లులేని వారు ఎవరు బీద ఎవరూ అని విచారణ జరిపి ఎంపిక చేస్తారు.కాని కాంగ్రెసు పార్టీ విధానం వలన అసలైన లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని తెలిజేసారు.

# ఉప్పరపల్లిలో రెవిన్యూ సదస్సును సందర్శించిన వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం-భూ భారతి చట్టం రైతులకు ఒక చుట్టం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




వర్ధన్నపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం మరియు జిల్లా నాయకులు పోచాల వెంకన్న గౌడ్ సందర్శించి రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ.....భూభారతి చట్టం అమలుపై వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏంపిక చేయడం జరిగింది.వరంగల్ జిల్లాల్లో 12 మండలాలు ఉన్నప్పటికీ మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు ప్రత్యేక చోరువతో వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం పైలెట్ ప్రాజెక్ట్ గా ఏంపికావడం జరిగిందనీ అని అన్నారు.ప్రజాకోణంలో తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య అన్నారు.రెవెన్యూ సదస్సులలో రైతులు,ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి రైతుల సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో సమగ్రమైన అధ్యయనంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకుపోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం,గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో కుటుంబాలు భూసంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆరోపించారు.ఒక కుట్రపూరతంగా,దురుద్దేశ్యముతో తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు ఇప్పటికీ అవస్థలు పడుతున్నారని అన్నారు.ధరణి ప్రజల జీవితాలు ఆగం చేసింది.ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు చిన్నభిన్నాం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పెద్దలే ధరణి దంతాలకు అండగా నిలిచారని ఆరోపించారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి సలహాలు,సూచనలు మరియు ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్ళలో ఆనందం చూడాలనే సంకల్పంతో భూభారతి చట్టాన్ని తీసుకురవడం జరిగిందని తెలిపారు.

# మిరియాల నాగేశ్వరావు మృతి పార్టీకి తీరంలోటు

తాళ్లూరు డేవిడ్



జనసేన పార్టీ మధిర నియోజకవర్గ%శీ% ఎర్రుపాలెం మండలం కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరావు అంతిమ యాత్రలో పాల్గొని యాత్రలో పాల్గొని పాడే మోసిన జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ మిరియాల నాగేశ్వరావు అకాల మరణం చెందటం చాలా బాధాకరమని పార్టీ బలోపేతం గురించి అహర్నిశలు కష్టపడుతూ పార్టీని బలోపేతం చేస్తూ వివిధ పార్టీలకు దీటుగా పార్టీని ముందుకు నడిపిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన పోరాడుతున్న తరుణంలో అకాల మరణం చెందటం పార్టీకి తీరంలోటని అదేవిధంగా వారి కుటుంబానికి మధిర నియోజకవర్గం జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల నాయకులు అనుముల నరేష్ ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర జిల్లా విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్ ఎర్రుపాలెం మండల నాయకులు పగడాల రామారావు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో భూ భారతి సదస్సులు...

– ప్రజల వద్దకే అధికారులు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గొంతుక ):



రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సద స్సుకు కలెక్టర్ పాల్గొని,ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లా డి,వారి సమ స్యల గురించి అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి(ఆర్వోఆర్) చట్టం అమ లులో భాగంగా జిల్లాలో ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలిపా రు.రా ష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలోని 28 మండలాల్లో భూ సమస్యల పరి ష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నట్లు తెలి పారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురా వడం జరిగిందని తెలిపా రు.గతం లో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని,ఇక ఇప్పుడు అధికారులు ప్రజల వద్దకు వచ్చి, వారి అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరి స్తున్నారని తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థా యిలో విచారణ జరిపి,అర్హులను గుర్తించి ఈ నెలాఖరులోపు వారికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. మొదటి రోజు భూ సమస్యలపై గోపాల్ దిన్నే గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చిన ట్లు తెలిపారు. భూ సమస్య లు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు.రైతులు తమ భూ సమస్యల ను పరిష్కరిం చుకునేం దుకు ప్రభుత్వం నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబ డుతు న్నాయని,మీ సేవా కేంద్రాల్లో ఫీజు ఉంటుందని,ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ సాదా బైనామా,సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటినిపరిష్కరిస్తున్నామన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయ ణ,ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుఅంజన్నను దర్శించుకున్న మహిళ కమిషన్ చైర్మన్

ప్రజా గొంతుక /మల్యాల



తెలంగాణ మహిళ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదా కుటుంబ సమేతంగా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మహా మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ఈఓ శ్రీకాంత రావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహరనాథ్,సునీల్ కుమార్ ,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మే 06



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి హెచ్ డి సి కమిటీ సభ్యులు కంకర సీనయ్య టి ఎస్ ఎం ఐ డి సి ఏఈ రవీందర్ రెడ్డి తదితరులు

# ఢిల్లీలోని పార్లమెంట్ అనెక్స్ లో మహిళా సాధికారత కమిటి తొలి సమావేశానికి...

హాజరైన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ,
ప్రజా గొంతుక డిస్క్ ( మే 6 ):

నేడు 11 గంటలకు చైర్మన్ పురంధేశ్వరి ఆద్వర్యంలో మీటింగ్ఈ సమావేశంలో పాల్గొననున్న కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ నేడు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి బయల్దేరి వెళ్లిన డీకే అరుణమ్మ దేశంలోని మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చ మహిళా సాధికారత దిశగా తీసుకోవాల్సిన చర్యలు, నిర్ణయా లపై చర్చించనున్న కమిటీ సభ్యులు అన్నట్టు తెలుస్తుంది.



# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన సింగరేణి వర్క్షాప్ డ్రైవర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఉద్యోగాలు ఇప్పిస్తానని, మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిన సంఘటన కొత్తగూడెంలో సంచలనంగా మారింది. సింగరేణి మెయిన్ వర్క్ షాప్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న అన్న బోయిన రాజేశ్వరరావు పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్వరరావు ప్రజల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇతనితో పాటు మరో బృందం ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ నేతృత్వంలో జరిపిన దర్యాప్తులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో మరికొంత మంది పేర్లు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. సంఘటనపై ఏసీబీ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తోంది.

# పటాన్చెరు డివిజన్లకు సంబంధించిన 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ చేసిన గూడెం మైపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మే 06



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు మున్సిపాలిటీలు డివిజన్లకు సంబంధించిన 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్ పుష్ప నగేష్ అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం గుమ్మడిదల మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి రాజు తదితరులు



# అనారోగ్యంతో ఉన్న తిమ్మప్పని పరామర్శించిన...

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని టీటీ దొడ్డి గ్రామానికి చెందిన తిమ్మప్పఅనారోగ్యంతోబాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే కర్నూల్ లోని అమీలియా హాస్పిటల్ నందు వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని వైద్యులను మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే గారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకు లు తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందించిన ఎమ్మెల్యే విజయుడు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల పరిధిలోని పెద్ద తాంద్రపాడు గ్రామానికి చెందిన కృష్ణవేణి ఆపరేషన్ కొరకు ? 4,00,000/– రూపాయల ఎల్ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# జిల్లా యువజన మరియు క్రీడాల శాఖ ఆధ్వర్యంలో 10.సమ్మర్ క్యాంపు నిర్వహణ.

కామారెడ్డి ప్రజాగొంతుక./రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కామారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో (10) సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుంది అందులో బాగంగా ఈరోజు రామారెడ్డి లో ఫుట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి సమ్మర్ కోసం క్యాంపులో (34) బాలబాలికలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. జిల్లా యువజన మరియు క్రీడాల శాఖ అధికారి మాట్లాడుతూ ఇట్టి క్యాంపును (14) సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రతి ఒక్కరు సద్వినియోగం పరచుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి కి ఎదుగాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె.ఎస్ జగన్నాథం గారు మండల స్పెషల్ ఆఫీసర్ సంజయ్ కుమార్ గారు తహసిల్దార్ శ్రీమతి ఉమలత గారు, ఎం.పీ.డీ.వో తిరుపతి రెడ్డి గారు ఎం.ఈ.ఓ గారు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామారెడ్డి గారు సమ్మర్ కోసం నిర్వాహకులు బాలరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంచే.పాండుయాదవ్

మహేశ్వరం మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం మండల కేంద్రంలో పీఏసీ ఎస్ గోదాం వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని మహేశ్వరం పీఏసీ ఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యక్షులు మంచే.పాండుయాదవ్ మాట్లాడు..... తూ రైతులు పండించిన వరి ధాన్యా న్ని కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో షఫీ, డీసీఎంఎస్ డైరెక్టర్ ప్రభాకర్)( చాకలి యాదయ్య వైస్ ప్రెసిడెంట్ )కే చంద్రయ్య ) (కృష్ణ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్).' ఆదిల్ మరియు మోడీ జంగయ్య డైరెక్టర్ మునగపాటి నవీన్ , తదితరులు ఉన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ మండలం రావినూతల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో మధిర జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడిని దృష్టిలో పెట్టుకొని నేత్రదానం చేయండి పలువురికి చూపునందించండి మెగాస్టార్ చిరంజీవి అన్న మాటలను గుర్తుచేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సరిగా చూపు లేని వారికి సరైన చూపును అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఐదు మండలాల్లో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. అత్యవసరమైన వారిని ఆస్పత్రికి పంపించడం జరిగింది. తాళ్లూరి స్వామి కాంపాటి బుజ్జి ఇంద్ర యోహాను ఇంద్ర బుల్లి ఇరుగు రాములు గుర్రం వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవేందర్ కంచె, టెక్నీషియన్ శ్రీను భాష మరియు జనసేన పార్టీ ముదిగొండ మండల నాయకులు అనుమూల నరేష్ ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్-ఎండోమెంట్ రివ్యూ మీటింగ్,సరస్వతి పుష్కరాలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని సరస్వతీ నదీ పుష్కరాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేషీలో కొనసాగుతున్న సమీక్ష.మే 15నుంచి 26వరకు జరిగే సరస్వతీ నదీ పుష్కరాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,ఎల్‌పి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సారథ్యంలో హైదరాబాద్‌లోని మంత్రి సురేఖ కార్యాలయంలో దేవాదాయ,పంచాయతీరాజ్,ఆర్టీసీ,ఆర్ అండ్ బీ,ట్రాన్స్ పోర్టు తదితర శాఖఉన్నతాధికారులు,ఇంజినీరింగ్ విభాగ హెడ్ లతో సుదీర్ఘ సమీక్ష.ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు,డీజీపీ జితేందర్,డీజీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి,సంగీత్ నాటక్ అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల,దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,ఆర్.అండ్.బి.ట్రాన్స్పోర్ట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ లోకేష్ కుమార్,సింగరేణి సిఎండీ బల్ రామ్,సీఈఓ సేర్ప్ దివ్యా దేవరాజన్,ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి,ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు,అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి,భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఇతర శాఖల ఉన్నతాధికారులు,ఆలయ ఈఓ మహేశ్,ఆలయ ప్రధాన,ఉపప్రధాన అర్చకులు పాల్గొన్నారు.పుష్కరాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు,శాశ్వత మరియు తాత్కాలిక ఏర్పాట్లపై చర్చ జరుగుతుంది.కాళేశ్వరం ఒక్క చోటనే సరస్వతి నదికి పుష్కరాలు జరుగుతుండడంతో అన్ని రాష్ట్రాల నుంచి రోజుకు లక్షన్నరకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని మంతులు సురేఖ,శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అధికారులు చేసిన ఏర్పాట్లపై సమగ్ర చర్చ.

# తరుగు పేరిట దోపిడీని అరికట్టాలి..

- క్వింటాల్ కు 2.5కిలోల తరుగుతో రైతుకు అన్యాయం...- కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల పడిగాపులు...
- వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన...- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గొంతుక):



వరి కొనుగోలు తరుగుపేరిట దోపిడిని అరికట్ట లని, కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగో లు చేపట్టి రైతుకి మేలు చేయాలని నేడు మల్దకల్ మండలం లోని బిజ్వా రం గ్రామం లో పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేం ద్రాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడు తూవద్ద కొనుగోలు కేంద్రం వద్ద తరుగు పేరిట 40 కేజీల బస్తాకు 600 గ్రాముల గన్నీ బ్యాగుల తరుగు తీయ్యాల్సి ఉండగా, కిలోన్నర వరకు తరుగు పేరిట దోపిడీ చేయడం అన్యాయమని ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. అలాగే క్వింటాల్ ధాన్యానికి హమాలి చార్జీలు వసూ లు చేస్తున్నా రని, ఈ చార్జీలు రైతు లపై వేయకుండా పూర్తి మొత్తానికి ప్రభుత్వమే పూర్తిగా భరించాలని తెలిపారు.వెంటనే కొనుగోలు జరపాలని, ధాన్యం అమ్మిన తర్వాత ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా కలిపి ఇవ్వాలని కోరారు. రైతులకు వద్ద కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని, వారికి కావాల్సిన తాగుని రు,టెంట్లు మరియు ఇతర సౌకర్యాలు అందుబా టులో ఉంచాలన్నారు. రైతులు తమ పంటను వద్ద కొనుగోలు కేంద్రం దగ్గర 20 రోజుల పాటు ఉంచిన కుడా ధాన్యాన్ని కొనకుండా నిర్లక్ష్యం చేస్తున్నా రని, తేమ శాతం 17 ఉంటే వడ్లను కొనాలని ప్రభు త్వము ఒకవైపు చెబుతున్న మరోవైపు దానికివిన్నంగావ్యవహరిస్తున్నారని రైతులు కొనుగోలు కేంద్రం వద్ద నిద్రాహా రాలు మాని, పడిగాపులు కాస్తూ, పంటు ల బెదడతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు.ఈకార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్యాదవ్,ప్రేమ్రాజ్మెమ్మట్టు,లక్ష్మన్న,గోపాల్,,చిన్న రాముడు,ఆశ న్న,కృష్ణ,బలిజ రాజు,నాగేష్,రమేష్,భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి తేనె పూసిన కత్తి

తరిగొప్పుల మండలం6 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

మనిషిజీ
ఈ పుడమిపై అడుగుపెట్టక మునుపే
కడుపులోనే ఉసరవెల్లిలాంటి
రంగురంగుల వంకర బుద్ధి వ్యక్తిత్వాన్ని నేర్పించాలి.
నా అనేవాడికి కూడా
వదలకుండా
కలబంద నారతో గొంతులుకోసేటట్లు ఉండాలి.
మనిషిజీ
ఈ సమాజంలో మనుగడ సాగించాలంటే
నిలువెల్ల
విషపూరితమైన ఆలోచనలతో
తడిబట్టతో కుతికపిస్కేసే వక్రబుద్ధితో ఉండాలి.
మనిషిజీ
ఈ నేలపై పండిన నూకల్ని తిని నాల్గొద్దులు
బతుబండి నడపాలంటే
కనిపించిన ప్రతీ మనిషితో లోపలొకటి పెట్టుకోని
బయట ఇంకోలా మసులుకుంటూ
పన్నెండు నాల్కల ధోరణిని నేర్చుకునాలి.
ఓ మనిషి నీ బిడ్డలకు
రాత్రింపూట రోజుకో పాఠం చెప్పు
మనిషి స్వార్థాల గురించి
వెకిలినవ్వుల అర్థాల గురించి
గోడదాపు గుసగుసల గురించి
మోసపూరిత ఆలోచనల గురించి
వెన్నుపోటు పొడిసే కత్తుల గురించి
నమ్మకద్రోహం చేసే మిత్రుల గురించి
చెప్పకపోయావోజీ
ఇక నీ బిడ్డలు మన్నుతిన్న పాములే.
మనిషిజీ
ఈ లోకంలో పదిమందితో కలిసి తిరుగుతూ
పనులు చక్కబెట్టుకొని పదిలంగా జీవించాలంటే
పూటకో అబద్ధం
నిమిషానికో మోసం
గంటకో అవినీతి చేయాల్సిందే
లేకుంటే
మనిషి మనుగడ ప్రశ్నార్థకమే..?
మనిషిజీ
ఈ కాలంలో జనంలో కలిసి ముందుగా పరుగెత్తలన్న
జనం ఎన్ను అడుగులేస్తూ నడవాలన్న
నిలువెల్ల విషం నింపుకొని
పగను పంటికింద నములుతూ
కూటిలో విషమేసి చంపేసేటట్లు ఉండాలి.
మనిషిజీ
ఈ భూగ్రహంపై జీవించాలంటే
విలువలను తూకమేసి అమ్మాలి
సిద్ధాంతాలను తుంగలో తొక్కేయాలి
బంధాలను బొందలోపెట్టేయాలి
కట్టుబాట్లకు పాడెకట్టలు కట్టాలి
నమ్మకాలను నడివీధిలో ముంచేయ్యాలి
అట్టైతేనే ఇక్కడ బతుగలవు.
ఓ మనిషి
వీటన్నింటిని కాదంటే
మానవజాతి ఒకటుందేదని
మ్యూజియంలో చూడాల్సిందే రేపటి తరానికి.
ఇకమీదట మంచి మనిషన్నవాడిని
చెదలుపట్టిన చరిత్రపుటలో చదువుకోవాల్సిన
దినాలు దగ్గర్లోనేవున్నాయి.
ఓ మనిషి
బయట తిరుగుతున్నావా
తస్మాత్ జాగ్రత్త
మనిషులనే క్రూరమృగాలు తిరుగుతున్నాయి.!?.
ఇది నా నిత్యజీవితంలో ఎదురైనా సంఘటనల ఆధారంగా నిన్న కొంచెం టైం దొరికితే రాసినది...?
//ప్రవీణ్ కుమార్ కాత//



# పత్రికా ప్రకటన విద్యుత్ భద్రతా వారోత్సవాలు2025ఘనంగానిర్వహణ

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.
ప్రాంతం: కామారెడ్డి డివిజన్ %-% టీజీఎన్‌పీడీసీఎల్
స్థలం: కళాభారతి ఆడిటోరియం, కామారెడ్డి






ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరమూ టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు %-% 2025 ను 01 మే నుండి 07 మే వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 06 మే 2025 నాడు కామారెడ్డి డివిజన్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు హాజరై విద్యుత్ ఉద్యోగులు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని పురస్కరించుకుని ప్రసంగించారు. విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, 24 గంటల విద్యుత్ సేవలను నిస్వార్థంగా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ %-% "విద్యుత్ ఉద్యోగులందరూ భద్రతా నిబంధనలు తగిన విధంగా పాటించడమే కాకుండా, విధుల్లో నిష్ఠతో కూడిన ప్రవర్తన కలిగి ఉండాలి. ప్రతి ఉద్యోగి భద్రత పట్ల అప్రమత్తంగా ఉండి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి. విద్యుత్ విభాగం ప్రజలతో నేరుగా సంబంధం కలిగి ఉండే విభాగం కనుక, వారి భద్రతే మా మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి" అని స్పష్టం చేశారు.అనంతరం, డాక్టర్ రమేష్ బాబు గారు (అనస్తీసియా స్పెషలిస్ట్) విద్యుత్ ప్రమాదాల సందర్భంలో తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్సలు, సిపిఆర్ (%ఇా=%) చేయవలసిన విధానాన్ని కార్యాచరణాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది కళాబృందం నిర్వహించిన నాటకం ద్వారా వ్యవసాయదారులకు విద్యుత్ సంబంధిత ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్ %డ% భద్రత అధికారి) శ్రీ ఎం. ప్రభాకర్ గారు, డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) శ్రీ కళ్యాణ చక్రవర్తి గారు, డివిజనల్ ఇంజనీర్ (ఎంఆర్‌టీ) శ్రీ నాగరాజు గారు పాల్గొని, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ.లు, సబ్ ఇంజనీర్స్ %ాబవీ% సిబ్బంది, సబ్‌స్టేషన్ ఆపరేటర్స్ తో పాటు ప్రజలు, భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం %-% భద్రతా సూత్రాలను పాటిద్దాం అనే నినాదంతో ఈ వారోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.శ్రీ కళ్యాణ చక్రవర్తిడివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)కామారెడ్డి డివిజన్, టీజీఎన్‌పీడీసీఎల్

# వరంగల్ కొత్తవాడలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




వరంగల్ కొత్తవాడ ఇందిరమ్మ విగ్రహం దగ్గర 23 వ డివిజన్ లో మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం ఏర్పాటు చెయ్యగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు,టీపీసీసీ కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్,మీసాల ప్రకాష్,మడిపెల్లి కృష్ణ,కత్తెరశాల వేణు,దామెర రాజ్ కమల్ 23వ డివిజన్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఇందిరమ్మ విగ్రహానికి పూల మాలవేసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రాంభించి 80 ఫీట్ల రోడ్ మాస్టర్ తుమ్మల కుంట జెండా గద్దె ఆటోనగర్ రోడ్ మీదుగా సాగుతూ గోపాల స్వామి గుడి ఎంజీఎం రోడ్ మట్టెవాడ మీదుగా పాపయ్య పేట చమన్ దగ్గరకు కు చేరి కార్యకర్తల ప్రమాణాలతో కార్యక్రమం ముగిసినది.ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిండు పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ని అవమాన పరిచిన హెూంమంత్రి అమిత్ షా బీజేపీ నాయకులను హెచ్చరించడం జరిగింది.130 కోట్ల భారత ప్రజల హక్కుల పరిరక్షణ,ప్రాథమిక హక్కులు,చట్టాలు బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలకు నెలవు ఐన రాజ్యాంగాన్ని మార్చాలని చూసి రాజ్యాంగాన్ని అవమాన పరిచిన ఈ నాయకులు 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి అణగారిన వర్గాలకు అన్యాయం చెయ్యాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు అని రాబోవు రోజుల్లో బీజేపీ కనుమరుగు కావడం కాయం అని అన్నారు.బాపూని అవమాన పరిచినా,రాజ్యాంగం జోలికి వచ్చినా బీజేపీ నాయకులను తన్ని తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్,కొక్కుల సతీష్,మండల శంకర్,అంజద్,ఆవుల శ్రీను,దేవసాని విజయ్,బొల్లు సతీష్,నంబి మురళి,దేవర రాము,మామిడాల నరేష్,ఎస్.కె హైదర్,ఈగ శ్రీధర్,అడిగొప్పుల సంపత్,పంతగాని శ్రీనివాస్,కొలిపాక మదనయ్య,కూరపాటి సంపత్,బాసాని కరుణాకర్ నేత,రజిని,కవిత,మమత,రెహానా తో పాటుగా చేనేత కార్మికులు 200 మంది పాల్గొన్నారు.

# పాకిస్తాన్, బంగ్లాదేశ్, ముస్లింలను వెంటనే వారి దేశాలకు పంపించాలి.బిజెపి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి, వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించుట గురించి.పై విషయమై మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాల్సిందిగా భారతీయ జనతా పార్టీ, చర్ల మండల శాఖ తరుపున తమరిని కోరుతున్నాము. గత నెల ఏప్రిల్ లో పహల్గం లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది. అటువంటి వారెవరైనా మన మండలంలో నివసించి వునట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందునా, వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల, అధ్యక్షులు నూప రమేష జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం.జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ. సీనియర్ నాయకులు ఈర్ప సుబ్బారావు.బంధ మధు.తదితరులు పాల్గొన్నారు. గుర్తించి వెంటనే పంపేయాలి

# ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల తదితర ప్రముఖులకు రాయచూరు మున్నూరుకాపు సంఘం ఆహ్వానం

ప్రజా గొంతుక/ బంజారాహిల్స్/ మే /6



కర్ణాటకలోని రాయచూరుకు చెందిన మున్నూరుకాపు (బలిజ) సమాజం ప్రతి ఏటా జూన్ నెలలో ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగను ఘనంగా జరుపుతుంది.ముంగారు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు, రాయచూరు మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఈ కారా పౌర్ణమి పండుగ ఉత్సవాలు మొదలయ్యాయి.అదేవిధంగా ఏడాది జూన్ 10,11,12వతేదీలలో ఈ పండుగ రజతోత్సవాలను ఘనంగా జరుపాలని రాయచూరు మున్నూరుకాపు సమాజం నిర్ణయించింది.ఇందులో భాగంగా కర్ణాటకలోని చిక్ బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల నాయకత్వంలో 30మందితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులను కలిసింది.కారా పౌర్ణమి పేరుతో తాము ప్రతి ఏటా రైతుల పండుగను ఘనంగా జరుపుతామని,ఇందులో భాగంగా వచ్చే నెల జూన్ 10,11,12వ తేదీలలో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిలు రవిచంద్ర, కమలాకర్ తదితర ప్రముఖులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన,కుస్తీ పోటీలు జరుగుతాయని,ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు వివరించారు.ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమల్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్,ఊసా రఘు,దుర్గం రవీందర్, చెరుకూరి శేషగిరిరావు,డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,తేళ్ల మురళీధర్,బేతి శ్రీధర్,బాపట్ల మురళి తదితర ప్రముఖులను వారు ఆహ్వానించారు.ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిల నాయకత్వాన ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులు బీ.నర్సిరెడ్డి,జి.శేఖర్ రెడ్డి,సాయి,వినయ్ రెడ్డి,అమర్ నాథ్,జీ.ప్రతాపరెడ్డి,విజయ్ రాజు,హంపీ రెడ్డి,జీ.నరేష్,జీ.నర్సిరెడ్డి,యు.గోవిందరెడ్డి,దేవరాజ్ రెడ్డి తదితరులకు ఆత్మీయ స్వాగతం లభించింది. రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులను తెలంగాణ మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాలతో సత్కరించారు,వారి గౌరవార్థం ఎంపీ రవిచంద్ర ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.



# విరాళం అందజేసిన వాకిటి పద్మ అనంతరెడ్డి

వలిగొండ మే 06 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామా దేవత కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ.విరాళంగా 60, 116/- రూపాయలను కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సిఎన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆరూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోలే పాక యాదయ్య మాజీ సర్పంచ్ పోలెపాక సమ్మయ్య మాజీ ఎంపీటీసీ పొలెపాక చంద్రయ్య పొలెపాక యాదయ్య బండరి నరసింహారెడ్డి జక్కిడి శ్రీనివాస్ రెడ్డి బోగారం దాసు ఆవుల స్వామి ఆవుల సత్యనారాయణ ఆవుల బిక్షపతి బండ్ల అచ్చయ్య కనుక చారి తదితరులు పాల్గొన్నారు

# లింగంపేట మండలం లో భూభారతి సర్వే. పరిశీలించిన జిల్లా. కలెక్టర్.ఆశీష్ సంఘ్వాన్..


ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం నల్లమదుగు, ముంబాజీపేట గ్రామంలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు.అనంతరం లింగంపేట్ మండలం భవానీపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ సందర్శించి, కొనుగోళ్ల వివరాలు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరేడు గొమ్ము మోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్స్

ప్రజా గొంతుక మే ఆరు డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ప్రిన్సిపాల్ శిరీష నేరేడు గొమ్ము మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్మీడియట్ లో ఇంగ్లీష్ మీడియం లో ఎంపీసీ బైపిసి ఎంఈసి సిఈసి ల గ్రూపులలో 40 సీట్లు ప్రతి గ్రూపుకి సీట్లు కలవని బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుందని ఆమె తెలిపారు. ఆశావాహులైన విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి యొక్క ఎంపిక లిస్టును ఈనెల 26వ తేదీన పాఠశాలలోని నోటీస్ బోర్డు నందు ప్రదర్శిస్తామని అదేవిధంగా 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆమె తెలిపారు. జూన్ రెండవ తేదీన తరగతులు ప్రారంభమవుతాయ ని పరిసర ప్రాంతాలు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంతటి చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నందున విద్యార్థులు అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కొర్ర శిరీష విద్యార్థులను కోరారు.

# బ్రహ్మ కంప్యూటర్స్లో కంప్యూటర్ శిక్షణ పొందిన...

-మా పూర్వ విద్యార్థి" కుమారి స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా" ఎంపికైన సందర్భంగా, నేటి ఉదయం వారికి ఆత్మీయ సన్మానం,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలలో నేడు స్వర్ణ మల్లిక విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకొని బాగా కష్టపడితే ప్రతి ఒక్కరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆమె తెలిపారు. బ్రహ్మ కంప్యూ టర్స్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడు తూ కుమారి స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగం సంపాదించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ విధంగా ప్రతి విద్యార్థి కూడా సమయం వృధా చేయకుండా విద్య పైన దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి కూడా గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ది:-06.05.2025 క్యాంపు కార్యాలయం-మణుగూరు

అంబరాన్నంటిన జననేత "పాయం" గారి పుట్టినరోజు సంబరాలు...!!.
ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడ- ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపేందుకు వందలాదిగా కదిలిన అభిమాన సంద్రం- అభిమానంలో సెంట్రాఫ్ అట్రాక్షన్'గా బూర్గంపహాడ్ కాంగ్రెస్"నియోజకవర్గ శాసనసభ్యులు..అభిమాన నాయకులు"గౌ ఎం శ్రీ పాయం వెంకటేశ్వర్లు" గారి జన్మదినము సందర్భంగా క్యాంపు కార్యాలయం వేదికగా వందలాదిమంది అభిమానుల నేతృత్వంలో కేక్ కటింగ్ చేయించి శాలువాతో ఘనంగా సత్కరించి, ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు...యువజన శ్రేణులు- అనంతరం క్యాంపు కార్యాలయం వేదికగా యువజన కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమం లో పాల్గొని రక్తమందించి అక్కడ నుండి నేరుగా భద్రాచలం" పట్టణ పరిధిలోని ప్రముఖ వృద్ధాశ్రమమైన సరోజినీ ఓల్డ్ ఏజ్ హోమ్ నందు అభాగ్యులైన సుమారు 120 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అనునిత్యం సేవాదాతృత్వం చాటుతున్న ఆయా వృద్ధాశ్రమం నిర్వాహకులను ఆత్మీయంగా సత్కరించిన పార్టీ నాయకులు, అభిమానులు, మరియు యువజన శ్రేణులు....!

## రాయికల్పట్టణబీజేపీ అధ్యక్షులుగా కుర్మ మల్లారెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుర్మా మల్లారెడ్డి ని రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాగా కుర్మా మల్లారెడ్డి బీజేపీ క్రియ శీల సభ్యులు గా కొనసాగుతూ మొదట ఎబివిపి,ఆర్.ఎస్.ఎస్,కిసాన్ మోర్చ విభాగాలలో చురుకుగా పాల్గొని రాష్ట్ర కిసాన్ మోర్చ సభ్యులు గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.రైతు సంఘాల పక్షాన ఉద్యమాల్లో పాల్గొని,హిందూ ధార్మిక సామాజిక కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొని పార్టీ నాయకులతో సమన్వయం తో పనిచేస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో పట్టణ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు,మాజీ అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయన రావు,ఎంపీ ధర్మపురి అరవింద్,నియోజక వర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పట్టణ మాజీ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,సీనియర్ నాయకులు,యువ మోర్చ,కిసాన్ మోర్చ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు.కాగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డి నీ పలువురు నాయకులు అభినందించారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేటలో భద్రాచల తలంబ్రాల పంపిణీ

రామకోటి రామరాజు సేవకు గాను భక్తుల ఘన సన్మానం
మేము భద్రాచలం పోలేకపోయినా తలంబ్రాలు రావడం సంతోషంగా ఉందన్న భక్తులు




భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల పంపిణీ మంగళవారంనాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు గారు సిద్దిపేటలోని మార్కండేయ స్వామి దేవాలయంలో తలంబ్రాల విశిష్టత వాటి పవిత్రత తెలియజేసి భక్తులందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం రామయ్య కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా250కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. గత 26సంవత్సరాల కృషికి గాను 100కిలోల తలంబ్రాలు అందించారన్నారు. గోటి తలంబ్రాల్లో పాల్గొన్న వారికి తిరిగి తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. సిద్దిపేట గ్రామం నుండి భక్తులు గోటి తలంబ్రాలు భద్రాచలంకు పెద్ద ఎత్తున అందించారన్నారు.తలంబ్రాలు అందుకున్న భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మా గోటి తలంబ్రాలు కళ్యానానికి వెళ్ళాయని తిరిగి మళ్ళీ మాకు ఆ రామయ్య కళ్యాన తలంబ్రాలు అందుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మమ్మల్ని కూడా రామయ్య సేవలో పాల్గొనేలా చేసిన రామకోటి రామరాజును భక్తులు ఘనంగా శాలువాతో సన్మానించి సీతారాముల ఫొటో అందజేశారు.ఈ కార్యక్రమంలో పెందోట శ్రీనివాస్ చారి, కాసోజు శ్రీనివాస్ చారి, బచ్చు లక్షణ్, జాప మధుసూదన్ రెడ్డి, నగేష్ జీ, గొల్లపల్లి దేవేందర్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ దగ్గర మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు కు అనగా టౌన్ లో మరియు తంగడపల్లి, లక్కారం, లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం, వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినా 11 చెక్కులను ఈరోజు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్ కాసర్ల శ్రీనివాసరెడ్డి బొంగు జంగయ్య గౌడ్ కోయడ సైదులు గౌడ్ బాబా షరీఫ్ బత్తుల విప్లగౌడ్ అనుభయ్ కేతరాజు అచ్చయ్య పందుల రాజేష్ గౌడ్ పూదరి నరసింహ బండమీద వెంకటేష్ తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మసీదుగూడెం ,పెద్ద కొండూరు,గ్రామంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కాటపల్లి నవీన్ గౌడ్,బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఎండి గౌస్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల ఉత్పత్తిలో 93% లక్ష్యం సాధింపు

ప్రజా గొంతుక న్యూస్, మే 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పరిధిలోని కొత్తగూడెం ఏరియా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 93 శాతాన్ని సాధించింది. ఈ మేరకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు.ఏప్రిల్ నెలకు నిర్దేశించిన 13.07 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.09 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని ఆయన వెల్లడించారు. అలాగే, 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి మే 5, 2025 వరకు నిర్దేశించిన 14.57 లక్షల టన్నుల ఉత్పత్తికి 14.35 లక్షల టన్నుల ఉత్పత్తితో 98 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.రవాణా విషయానికి వస్తే, ఏప్రిల్ నెలలో రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా 13.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి మే 5, 2025 వరకు 16.12 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినట్లు జీఎం తెలిపారు.కంపెనీ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని షాలెం రాజు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇప్పటివరకు 650 మంది వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశాలు కల్పించామని, 70 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తంలో చెల్లింపులు జరిపామని, ఒకరికి నెలవారీ భృతి మంజూరు చేశామని ఆయన వివరించారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇంటి రుణాలపై వడ్డీ రాయితీ కింద 347 దరఖాస్తులు రాగా, 299 మందికి రూ. 10 లక్షల వరకు వడ్డీని అందించామని, సరైన పత్రాలు సమర్పించిన మిగిలిన 33 మందికి కూడా త్వరలో మంజూరు పత్రాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, తాజాగా మరో 15 మందికి ఇంటి రుణాలపై వడ్డీ మంజూరు పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం వెంట ఎస్. ఓ. టు జీఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కే. హేన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి ఎం. రమేష్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్, అధికారులు మజ్జి మురళి, బి. శంకర్, సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండనూతన తాసిల్దారుగా ఎం. మధుసూదన్ రెడ్డి

ప్రజా గొంతుక మే 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ నూతన తాసిల్దారుగా ఎం . మధుసూదన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కేతేపల్లి మండలం నుండి బదిలీపై వచ్చిన తాసిల్దార్ ఎం. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు సత్వర పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు. దేవరకొండ లో పనిచేసిన సంతోష్ కుమార్ మిర్యాలగూడకు బదిలీపై వెళ్లారు.

## ఘనంగా కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఐ.ఎన్.టీ.యు.సీ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

# ఉచిత పథకాలు రద్దుచేసి విద్య వైద్యం అందించాలి

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్,(మే6) సూర్యాపేట



:రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనవసరమైన ఉచిత పథకాలు రద్దుచేసి ప్రజలకు కావలసిన నాణ్యమైన విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో గొప్పలకు పోయి వేలాది కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తే ప్రజలందరూ స్వాగతిస్తారని తెలిపారు. ఉచిత విద్య అందిస్తే ఎంతోమంది నిరుపేదల పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జబ్బు చేస్తే ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చు భరించే శక్తి లేక వైద్యానికి దూరమై ఎంతోమంది పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి భారీగా నిధులు కేటాయించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం అంత ఉపయోగకరంగా లేదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినప్పటికీ బస్సుల్లో పురుషులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళల సిగపట్లు తప్పడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా దృష్టి పెట్టి పాలన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఉచితల పేరుతో ప్రభుత్వం చేసే అప్పులకు ప్రజల పై పన్నుల భారం పడుతుందని విమర్శించారు. ప్రజలకు కావలసిన విద్య,వైద్యం తో పాటు నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తే అంతకన్నా అవసరాలు ప్రజలు ప్రభుత్వాలను అడగరని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాస సముదాయాలు ఏర్పరచుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టేదారు పాసుపుస్తకాలు ఉండి ఎకరంలోపు ఉన్నటువంటి భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె రషీద్, సారగాండ్ల కోటేశు, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# 20 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలనీ పీ.హెచ్.సి.డాక్టర్ ప్రతీప్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన ఏం.వనజ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

మే 20న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రెండోవ ఏఎన్ఎంల ఆర్గనైజింగ్ సెక్రెటరీ వనజ మాట్లాడుతూ....ఎన్.హెచ్ ఎంలో పనిచేస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎంలు మరియు రొండోవ ఏ.ఎన్.ఎం.లు ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని,హెల్త్ కార్డు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని,ఏఎన్ఎంలు రెండో ఏఎన్ఎంలు అందరూ శాశ్వత పరిష్కారం కొరకు హాజరు కావాలన్నారు.ఒక్క రోజు ధర్నా ఇందిరా పార్క్ కు ఏ.ఎన్.ఎం.లు.అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునియ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏ.ఎన్.ఎం.లు సత్య వేద,స్వరూప,గీత తదితరులు పాల్గొన్నారు..

# అగ్రవర్ణాలకే కాదు - అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం

కులగణన ద్వారా దామాషా పద్ధతిలో అన్ని కులాలకు న్యాయం

జనాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం చేయటమే బీజేపీ లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కెఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఇవాళ జరిగింది.సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అబ్జర్వర్స్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ముక్కలు చేసి బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు.గులాబీ పార్టీ ఇక ఫామ్ హౌస్ కే పరిమితం అన్నారు.భవిష్యత్ లో జరిగే ఏ ఎన్నికలు అయినా కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని లక్ష్మారెడ్డి జోస్యం చెప్పారు.దామాషా పద్ధతిలో అన్ని కులాలకు న్యాయం చేసేందుకు కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల, ఎస్సీ వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని కిచ్చెన్న కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు కేఎల్ఆర్ సూచించారు.

# బాలాపూర్ మండల్ లో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల స్థావరాలలో పర్యటించిన శ్రీరాములు అందెల

రోహింగ్యాలను కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలే పెంచి పోషిస్తున్నాయి - శ్రీరాములు అందెల

హిందువుల రక్షణ కావాలో లేక రోహింగ్యాల రక్షణ కావాలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చెప్పాలి - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ లో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల స్థావరాల వద్దకు ఈరోజు ఉదయం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు చేరుకొని రోహింగ్యాల బస్తీలలో పర్యటించి వారికి ఉన్న శరణార్థి గుర్తింపు కార్డులను పరిశీలించే క్రమంలో రోహింగ్యాల వద్ద ప్రభుత్వ అధికార ఆధార్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, మొబైల్ ఫోన్లు సిమ్ కార్డులు వాహనాలు కలిగి ఉండడం బయట పడ్డాయి. ఈ సందర్భంగా శ్రీరాములు గారు వారిని ప్రశ్నించగా వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం కాగా తాము 20 వేల మందికి పైగా ఉన్నామని అందరి వద్ద కూడా ఉన్నాయని సమాధానం ఇచ్చారు ఈ నేపథ్యంలో శ్రీరాములు గారు బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు పోలీస్ వైఫల్యాల కారణాలవల్లే రోహింగ్యాలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు వస్తున్నాయని అక్రమంగా వాహనాలు పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు యుద్ధ సమయంలో వీరంతా పాకిస్తాన్ కి సపోర్ట్ చేస్తే మన రక్షణ విషయంలో భరోసా లేనట్లే అని, పాతబస్తీల్లో చేసే ఊరేగింపులో వీరంతా స్థానిక ముస్లిం గుంపుతో కలిసి పాలస్తీనా జెండాలు, రోహింగ్యాల జండాలు కూడా ఎగరవేస్తున్నారని, రోహింగ్యాల పేరుతో ఫుట్ బాల్ కూడా ఆడుతున్నట్లు సమాచారం ఉందన్నారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్తాన్ నుంచి కాకుండా మీరు లాంటి అంతర్గత శత్రువుల నుంచి కూడా మనకు ముప్పు ఉందని తెలిపారు. మన దేశం ధర్మ సత్రం కాదని మన ప్రాణాలు తీయాలనుకునే ఇలాంటి రాక్షసులకు భాగ్యనగరం అడ్డాగా మారడం విచారకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరిని పంపించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఇంట్లో 30,40 మందికి పైగా నివాసం ఉంటున్నారని, రోహింగ్యాలు నివాసం ఉంటున్న అన్ని స్థావరాలకు అక్రమంగా కరెంటు కనెక్షన్ తీసుకోవడం, నల్ల కనెక్షన్ తీసుకోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మనం పన్నులు కడితే రోహింగ్యాలకు, బంగ్లాదేశీయులకు ఫ్రీ రైస్ ఇతర పథకాలు అందిస్తున్నారు, కరెంటు బిల్లులు కట్టరు, ఇంటి పన్నులు కట్టరు, నల్ల బిల్లు కట్టరు ఇది ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంతా మేలుకోవాలని అందుకే భారతదేశనికి సిఏఏ, ఎన్ఆర్సిలను అమలు చేసి అక్రమ రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను దేశం నుంచి పంపివేయాలని అందుకు హిందూ బంధువులంతా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, వివిధ మోర్చా ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

మంత్రులు కొండా సురేఖ,దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి.రవాణా,శానిటరీ,భద్రతా,వైద్యం,ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి.గతంలో సమ్మక్క-సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి.చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు,వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు,పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,శ్రీధర్ బాబులు ఆదేశం.రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్,డీజీపీ,ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ.భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే “అంతర్వాహిని” సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఐటీ,పరిశ్రమలు,చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది.అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు.సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని,ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు.2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని,అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్,మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు.సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు,యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు.”సరస్వతీ పుష్కరాలు” పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు.కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని...అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు.సమ్మక్క సారక్క జాతర,కొమురవెల్లి కల్యాణం,భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు.భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.చలువ పందిళ్లు,టెంట్‌లు,శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు.కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్,యాప్ ద్వారా తెలియజేయాలన్నారు.ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు.ఉత్తరాన ప్రయాగ వద్ద,దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు.పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానంసరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు.పుష్కర ప్రారంభం మే 15,16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం,రంగంపేట,మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు,డీజీపీ జితేందర్,దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్,సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్,ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు,అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి,భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఇతర శాఖల ఉన్నతాధికారులు,ఆలయ ఈఓ మహేశ్,ఆలయ ప్రధాన,ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# భువాన్ రిభుకు ప్రపంచ లా కాంగ్రెస్‌లో 'మెడల్ ఆఫ్ ఆనర్'

బాలల హక్కుల పోరాటానికి అంతర్జాతీయ గౌరవం భువాన్ రిభు సేవలకు గర్వంగా ఉంది: నాగరాజు, పర్వతాలు
262 బాలల హక్కుల సంస్థల సమన్వయానికి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ షాద్ నగర్/మే 06/ప్రజా గొంతుక





బాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరంగా కృషి చేస్తూ సమాజంలో మానవతా విలువలకు నిలయంగా నిలిచిన ప్రముఖ న్యాయవాది భువాన్ రిభుకు అంతర్జాతీయ గౌరవం దక్కింది. ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రపంచ లా కాంగ్రెస్‌లో 15 దేశాల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 70 దేశాల నుండి వచ్చిన 1500 మంది న్యాయనిపుణుల సమక్షంలో ఆయనకు "మెడల్ ఆఫ్ ఆనర్" అవార్డు ప్రదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అశ్రీత ఎన్జీవో ప్రతినిధులు నాగరాజు, పర్వతాలు మాట్లాడుతూ %-% "భువాన్ రిభు సార్‌కు ఈ పురస్కారం రావడం మాకు గర్వకారణం. సమాజానికి సేవ చేసిన వ్యక్తులకు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు లభించడం ఎంతో స్ఫూర్తిదాయకం. జ్యూరీ అవార్డు ద్వారా ఆయన కృషికి వచ్చిన గౌరవం అన్నదే అభినందనీయం," అని పేర్కొన్నారు.భువాన్ రిభు చొరవతో దేశ వ్యాప్తంగా బాలల హక్కుల కోసం పనిచేస్తున్న 262 ఎన్జీవోలను ఒకే వేదికపైకి తీసుకురాగలిగారు. ఫలితంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే అఖిల భారత స్థాయి అలయన్స్ ఏర్పడింది. ఈ అలయన్స్ విద్య, ఆరోగ్యం, శ్రమ, బాలల రక్షణ వంటి కీలక రంగాల్లో విధ్వంసాత్మక పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రభుత్వాలతో చర్చలు జరిపి పాలసీ మార్పులకు దోహదం చేస్తోంది.భువాన్ రిభు సేవలు దేశవ్యాప్తంగా ఉన్న బాలల హక్కుల ఉద్యమ కార్యకర్తలకు కొత్త మార్గం చూపుతున్నాయని, ఆయనకు మరిన్ని గౌరవాలు లభించాలని న్యాయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసులో... సబితా ఇంద్ర రెడ్డి నిర్దోషి

సుదీర్ఘ పోరాటంలో ధర్మానిదే, న్యాయానిదే విజయం.. చారిత్రాత్మక తీర్పు.. అంటూ సంబరాలు చేసుకున్న నాయకులు
ఓబుళాపురం మైన్స్ కేసులో శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డిని నిర్దోషిగా తేల్చిన సిబిఐ కోర్టు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఈ యొక్కశుభ సమయాన్ని చారిత్రాత్మక తీర్పు తర్వాత మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలుపి.సబితా ఇంద్రారెడ్డిని హుటాహుటిన బయలుదేరి నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆనందం లో మునిగి పరవశించి పోవటం జరిగినది..సబితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మహేశ్వరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీ. డి వెంకటేశ్వర్ రెడ్డి , సీనియర్ నాయకులు పి సుధాకర్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గము కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి , మహేశ్వరం మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండలం పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీ. కాడమోని ప్రభాకర్ , మాజీ సైనికుడు కాట్రగడ్డ వాసు బాబు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ధర్మమే గెలిచింది, న్యాయం నమ్ముకున్నాం కాబట్టి న్యాయం గెలిచింది,.. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం సబితమ్మ,,. క్షుద్ర శక్తులు ఎన్ని ఎత్తులు వేసినా తుత్తునియలు చేసే దమ్ము మా సబితమ్మకే సొంతం. ఈ రోజు ఓఎంసీ కేసులో సిపిఐ కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని హుందాగా గౌరవిస్తున్నాము.




# ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని

తహసీల్దార్ ప్రభులు కి వినతి పత్రం అందజేసిన మండల బీజేపీ పార్టీ నాయకులు
ప్రజా గొంతుక,చౌడాపూర్:


మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని చౌడాపూర్ మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన మండల బీజేపీ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థాన్లు,బంగ్లాదేశీయులను బహిష్కరించాలని,పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రవాదులు కాశ్మీర్లో మహల్గామ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలి గోన్నారు.పాకిస్తాన్ తీరవాదులను మట్టి కల్పి విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునిపెన్నడు లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల అనుకూలంగా మరియు తెలంగాణ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు చౌడపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ ప్రభులు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్యా,వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మల్లికార్జున్,పురుషోత్తం,రాజశేఖర్,వెంకటేష్,మాసయ్య,మల్లేష్,బాల్రాజ్,రాజు, హనుమంతు,తరుణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డును అందుకున్న సీసీఎస్ ఎస్ఐ ప్రవీణ్ ను అభినందించిన రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హైదరాబాదు నందు గల కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు జరిగిన జీ-తెలుగు అవార్డ్స్,తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025 కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్న సీసీఎస్ ఎస్ఐ ప్రవీణ్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025 అవార్డును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ,ప్రజలకు సేవలందించే అధికారులు సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో తన వంతు కృషి చేసిన ఎస్ఐ ప్రవీణ్ ను ఈ సందర్భంగా అభినందించారు.




# కొలను హన్మంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన గొల్ల జాన్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ, ప్రజానాయకుడు, పేద ప్రజల మాస్ లీడర్, కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ నాయకులు గొల్ల జాన్. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ...మనసున్న మహరాజు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, మచ్చలేని చంద్రుడు,ఎల్లప్పుడూ ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ సైనికులు, మృదు స్వభావి, ఆప్యాయంగా ఆదరించే మంచి మనిషి, భగవంతుడు మీకు మంచి ఆయురారోగ్యాలతో పాటు మీ అద్భుతమైన స్ఫూర్తివంతమైన నాయకత్వాన్ని దీవించాలని ప్రార్థిస్తూ ఆ పరమేశ్వరుడు మీకు సకల సౌభాగ్యాలను, ఆయురారోగ్యాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నామన్నారు.

# పాకిస్తానీ జాతీయులను బహిష్కరించాలి

భారత్ లో నివసిస్తున్న పాకిస్తానీలను వెంటానే దేశం నుండి పంపాలి.
రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు. కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:



రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి కులకచర్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు,సెంట్రల్ టెలికాం మెంబర్ ఘనపురం వెంకటయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ..పాకిస్థాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్ పెహ్లగం ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలత చిందించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ దేశాలు నేడు భారత్ కు మద్దతు ప్రకటిస్తున్నాయి.ఈ దారుణ చర్య తర్వాత కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో నివసిస్తున్నటువంటి పాకిస్తాన్ లను వెంటనే తమ దేశానికి వెళ్లాలని ఆదేశించడం సంతోషించదగిన విషయం అన్నారు.దీని ద్వారా భారతదేశానికి కలిగిన ముప్పును అరికట్టవచ్చని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి దిశా కమిటీ మెంబర్ జానకి రామ్, మండల ప్రధాన కార్యదర్శిలు పోమాల నరేష్,పెరమాల వెంకటేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్,గిరిజన మోర్చా అధ్యక్షులు కాట్రావత్ మహేష్, మండల కార్యదర్శి మల్లేశం,బీజేపీ నాయకులు గాదె మల్లేష్, హన్మంతు,శివ,సంతోష్,మల్లేష్, ధను,ప్రశాంత్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి 20 వేల రూపాయలు విరాళం.

తిరుమలయపాలెం ప్రజా గొంతుక న్యూస్.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి. ఆ గ్రామానికి చెందిన నూకల రామ్ రెడ్డి అనే వ్యక్తి 20.000 రూపాయలు మంగళవారం విరాళం అందించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం సొంత ఊరిని వీడి విదేశాల్లో స్థిరపడి ఈ మధ్యకాలంలో సొంత గ్రామానికి రాగా అంబేద్కర్ కమిటీ సభ్యులు ఆయనని సంప్రదించారు.ఈ సందర్భం గా ఆయన నీ విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని . అంబేద్కర్ కమిటీ సభ్యులు కోరగానే వెంటనే స్పందించి 20 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నూకల రామ్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన గ్రామానికి ఎంతో రుణపడి ఉన్నానంటూ గ్రామానికి ఎలాంటి అవసరం వచ్చిన తన వంతు సహాయం చేయడానికి ముందు ఉంటానని ఆయన తెలిపారు, విగ్రహానికి కావలసిన విరాళం అడగగానే స్పందించి తన వంతు సహాయం చేసిన నూకల రామ్ రెడ్డికి అంబేద్కర్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండారి సత్తిరెడ్డి ప్రొఫెసర్ మాగి వెంకన్న, మరియు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మాది వెంకన్న, కాంగ్రెస్ నాయకులకు మాగి బాలకృష్ణ, మాగి లక్ష్మయ్య, ఏతాకులు నగేష్ తదితరులు ఉన్నారు,






# ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి

ప్రజా గొంతుక న్యూస్ 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగూడెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తయింది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ విషయాన్ని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు.మండలంలోని రామవరం, కూలీలైన్, ఆనందఖని ఉన్నత పాఠశాలల్లో 6 నుండి 9 తరగతుల విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తమ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ, ఆనందంగా గడపాలని ఎంఈఓ ఆకాంక్షించారు.మరోవైపు, రేపు (బుధవారం) పాఠశాలలకు గ్రీన్ బోర్డులు సరఫరా చేయనున్నట్లు డాక్టర్ ప్రభుదయాల్ వెల్లడించారు. ఈ చర్యలు పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు

# అటవీ సిబ్బందిపై దాడికి యత్నం

జగ్గారంలో ఉద్రిక్తత ప్రజా గొంతుక న్యూస్ మే 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రామవరం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని పెనగడప సెక్షన్, కాంపార్ట్మెంట్ నం.09లో వన సంరక్షణ చర్యలు చేపడుతున్న అటవీ సిబ్బందిపై దాడికి యత్నం జరిగింది. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామవరం సి.హెచ్. ఎల్లయ్య మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి. సలూజా తమ సిబ్బందితో కలిసి ఫూట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ సరిహద్దులను పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జగ్గారం గొత్తి కోయ హాబిటేషన్‌కు చెందిన సుమారు 100 మంది ఒక్కసారిగా గుంపుగా వచ్చి అటవీ అధికారులను చుట్టుముట్టారు. వారు అధికారులపై దాడికి ప్రయత్నించడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. ఈ సంఘటన ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బందికి తీవ్ర భయాందోళన కలిగించడమే కాకుండా, వారి విధులకు ఆటంకం కలిగించింది.ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు తీవ్రంగా స్పందించారు. శాంతియుతంగా విధులు నిర్వహిస్తున్న తమ సిబ్బందిపై దాడికి యత్నించడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. జగ్గారం ప్రాంతంలో నెలకొన్న ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అటవీ శాఖ అప్రమత్తంగా ఉంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటన స్థానిక ప్రజలకు మరియు అటవీ సిబ్బందికి మధ్య మరింత భద్రతకు దారితీసే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండలం రావినూతుల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో మధిర జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడిని దృష్టిలో పెట్టుకొని నేత్రదానం చేయండి పలువురికి చూపునందించండి మెగాస్టార్ చిరంజీవి అన్న మాటలను గుర్తుచేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సరిగా చూపు లేని వారికి సరైన చూపును అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఐదు మండలాల్లో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. అత్యవసరమైన వారిని ఆస్పత్రికి పంపించడం జరిగింది. తాళ్లూరి స్వామి కాంపాటి బుజ్జి ఇండ్ల యోహాను ఇండ్ల బుల్లి ఇరుగు రాములు గుర్రం వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవేందర్ కండె, టెక్నీషియన్ శ్రీను భాష మరియు జనసేన పార్టీ ముదిగొండ మండల నాయకులు అనుమూల నరేష్,ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్రం, విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.












# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక మే 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పర్యటించడం జరిగింది ముందుగా సీతారాంపురం మాజీ సర్పంచ్ సున్నం సుశీల భర్త హనుమంత్ రావు ప్రమాదవశాత్తు గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు.అనంతరం ఫకీర్ తండాలో తేజవత్ నంద కుమారుడు సాయి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ములకలపల్లి మండల మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి,గంగవారపు సుధాకర్,పుష్పాల చందర్ రావు,భూక్య ధర్మ,సున్నం బాబురావు,తాటి రవి,శివ కుమార్,బాల శ్రీను,తదితరులు ఉన్నారు.

# సబితమ్మకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారు మంచే.పాండు యాదవ్

చరిత్రత్మక తీర్పుతో... నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ఎల్లప్పుడూ... అండగా ఉంటారని పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ తెలియజేశారు. పాండు యాదవ్ మాట్లాడుతూ.... మైనింగ్ కేసులో తుది తీర్పు ఇచ్చిన నాంపల్లి సిబిఐ కోర్టు. సబితా ఇంద్రారెడ్డి రిటైర్డ్ ఐఏఎస్ కృప నందలను నిర్దోషులుగా తేల్చిన సిపిఐ కోర్టు. గాలి జనార్దన్ రెడ్డిని దోషిగా తేల్చిన సిబిఐ కోర్టు... ఏ1 గా శ్రీనివాస్ రెడ్డి, ఏ 2 గాలి జనార్దన్ రెడ్డి,%ూ%3 గా రాజగోపాల్,%ూ%4గా ఓబులాపురం మైనింగ్ కంపెనీ %ూ%7 గా అలీ ఖాన్.... ఈ ఐదుగురికి శిక్ష ఖరారు చేసిన నాంపల్లి సిబిఐ కోర్టు పాండు యాదవ్ మాట్లాడుతూ... గత 12 సంవత్సరాల నుండి ఎన్నికలలో పోటీ చేసే ముందు.. ప్రతిపక్షాలు ఎన్ని మాటలు అన్నప్పటికీ మహేశ్వరం గడ్డపై సబితమ్మ గెలుపు.. కొనసాగుతూనే ఉంది. ఆమె నిజాయితీ ఈరోజు కోర్టులో తేలిపోయింది కాబట్టి... ప్రతిపక్షాలు ఇప్పటికైనా. ఎవరు ఏంటో చూసి మాట్లాడాలని కోరారు





# వివాహవార్షికోత్సవశుభాకాంక్షలు

జగదీష్ వరలక్ష్మి దంపతులకు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 6 (ప్రజా గుంతక):

30 వసంతాలు పూర్తిచేసుకుని 31 వసంతంలోకిఅడుగుపెడుతున్న సందర్భంగా,జోగులాంబ గద్వాల జిల్లా రెండవ రైల్వే గేట్ వీధికి చెందిన జగదీష్ వరలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఇటువంటి వివాహ వేడుకలు ముందు ముంద ఇంకాఎన్నోజరుపుకోవాలనిఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఆ దంపతు లకు ఆశీస్సులు ఉండాలని మన స్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుతూ.శుభాకాంక్షలుతెలిపినజర్నలిస్టురామాంజనేయులు.

# ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చాలి

## గట్టు సుధాకర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ వెనుకబడిన ముదిరాజులను బిసి-డి,నుండి బీసీ-ఎ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజులను బిసి-డి నుండి బిసి- ఏ లోకి మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ తీసుకొని ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని కోరారు.ముదిరాజ్ సామాజిక వర్గం బిసి-డి లో ఉండడం వల్ల ప్రభుత్వ పరంగా అనేక అవకాశాలలో వెనుకబడిపోయిందని,బిసి-డి లో ముదిరాజులను చేర్చడం వల్ల విద్యాపరంగా ఉద్యోగాలపరంగా అనేక రకాలుగా నష్టం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకసార్లు అనేక వేదికల మీద ముదిరాజుల స్థితిగతులను వాళ్ళ యొక్క పరిస్థితులను చెప్పడం కూడా జరిగింది ముదిరాజుల సామాజిక వర్గం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన ఉన్నటువంటి ముఖ్యమంత్రి కాబట్టి ముదిరాజులను కాపాడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని అన్నారు. వెనుకబడినటువంటి ముదిరాజులను బిసి-ఎ లోకి చేర్చినట్లు ఐతే ముదిరాజుల స్థితిగతులను మార్చె అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా ముదిరాజులు విద్యాపరంగా రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో చైతన్యం కావాలని ముదిరాజులకు సూచించారు ముదిరాజుల అందరూ ఐకమత్యంగా ఉండి బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి మార్చే వరకు ప్రభుత్వ మీద ఒత్తిడి తేవాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ముదిరాజులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విధంగా ఒక్కటిగా నిలిచి బిసి-డి నుండి ముదిరాజులను బీసీ-ఎ లోకి మార్చే వరకు పోరాటం చేద్దామని పిలుపనిచ్చారు

# సీసీ రోడ్లకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 06 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను ముందు వరుసలో ఉంచుతానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి రూ. 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను, కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మల్లేష్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి చౌదరి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజేష్, అడ్వైసరీ వైభవ్, శ్రీనివాస్, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి ప్రియా, రమణి, సమీర, స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి.రాముకి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(లిచిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కావలి రాము జన్మదిన సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చేసి అనంతరం సంబరాలు చేసుకోవడం జరుగుతుంది. అలాగే తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.. ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సుఖ సంతోషాలతో ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక



## హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్


ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు. నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్,(మే6) సూర్యాపేట:డ్రగ్స్ నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల అనర్థాల గురించి ప్రజల్లో, యువతలో అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోరంట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ను సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ మంగళవారం జిల్లా పోలీసు నందు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు, ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ బారిన అనారోగ్యం పాలవుతూ మరణిస్తున్నారని, యువతను ఈ డ్రగ్స్ మహమ్మారి నుండి రక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు. ప్రభాకర్ విద్యార్థులకు విద్య నేర్పుతు తనకున్న సమయాన్ని డ్రగ్స్ నిర్మూలన కోసం ఉపయోగించడం హర్షణీయమన్నారు. ఎవ్వరూ కూడా డ్రగ్స్ ను వినియోగించవద్దు అన్నారు, డ్రగ్స్ వాడితే యువత వారి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి వాటిని సమాజం నుంచి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. డ్రగ్స్ రవాణా, వినియోగం లాంటి వాటిపై పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నీలిమ హాస్పిటల్ అంటే నియోజకవర్గ ప్రజలకు శ్రీరామరక్ష



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజల ఆపద బాంధవుడు , ఆరోగ్య బాంధవుడు మన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని మండల బిఆర్ఎస్ నాయకులు ఇర్రి రమణారెడ్డి, బోడిగం చంద్రారెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, గంగం సతీష్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, జితేందర్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, కనకయ్య గౌడ్ లు అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ లో ఉన్న నీలిమ ఆసుపత్రిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న బచ్చన్నపేట మండల ,జనగామ నియోజకవర్గం ప్రజలను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు లక్షల వైద్యమును ఉచితంగా అందిస్తున్నందుకు నీలిమ మేడంకు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు అందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ వలసదారులను రాష్ట్రం నుంచి తరలించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు చంద్రమౌళి,బెజడి సిద్దులు,శీలం కోటి రాజు, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల గణేష్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు,నవీన్,భాస్కర్,రమేష్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షునిగా బంగారు మహేష్



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బిజెపి నుతన అధ్యక్షునిగా బంగారు మహేష్ నుఏకగ్రీవంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు, అనంతరం నూతన అధ్యక్షుడు బంగారం మహేష్ మాట్లాడుతూ, బిజెపి పార్టీ బలోపితానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టసుఖాలలో పాలుపంచుకుంటా నుఅన్నారు ,అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు, నాపై ఉన్న నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ కి మరియు రాష్ట్ర నాయకులకు,జిల్లా కోర్ కమిటీ నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,



## రోహింగ్యాలను తరలించాలని వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

ప్రజాగొంతుక(పాపన్నపేటమే 6)భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జమ్మూ కాశ్మీర్ మహాల్గావ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు ప్రత్యేకంగా హిందువులను వేరుచేసి చంపినటువంటి సంఘటన మనకందరికీ తెలిసింది దీనిపట్ల కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని దేశంలోని యావత్ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది. పహాల్గంలో జరిగిన దాడిలో స్థానిక వ్యక్తుల సహకారంతో ఉగ్రవాదులు చెలిరేగిపోయారని అలాగే ఉగ్రవాదులకు సంబంధించిన మూలాలు దేశంలో కొన్ని ప్రాంతాలలో విస్తరించాయని అనుమానంతో అనుమానిత మదర్సాలలో దేశభక్తిని నూరిపోయాల్సినవారు దేశ వ్యతిరేక కార్యకలాపాలపై చిన్నారుల జీవితాలను నాశనం చేస్తున్నారని అలాంటి వ్యక్తులపై స్థానికంగా ఉన్న మండల ఎంఆర్ఓ మరియు ఎస్ఐ నిఘా పెంచాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా కొత్తగా గ్రామాలలోకి వస్తున్న వారిపై వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి విచారించాలని పాపన్నపేట మండల భాజపా పార్టీ ఈరోజు స్థానిక ఎస్ ఐ కి మరియు మండల ఎమ్మార్వో గారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బి కొండ రాములు మాజీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ మైనార్టీ నాయకులు గౌస్ పాషా బుల్లెట్ సీనియర్ నాయకులు మల్లెం నారాయణ దుర్గయ్య మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ ఆ కుల సుధాకర్ మండల నాయకులు బొక్కల భాగేష్ లక్ష్మణ్ వడ్ల బాగేష్ బీజేవైఎం నాయకులు జగదీష్ సతీష్ రాజు యువ నాయకులు గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లాబచ్చన్న పేట మండలం ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సమావేశమై మాట్లాడుతూ,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానుఅని బచ్చన్న పేట మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాను,సమస్యల పరిష్కారంకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఘట్కేసర్ లో బచ్చన్న పేట మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ బిఆర్ ఎస్ రజ తోత్సవ సభ విజయవంతానికి కృషి చేసిన మండల నాయకులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల్లో ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.